క్లుప్తంగా

శివాలయం కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ శివాలయ నూతన ఉత్సవ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా కూరాకుల శేఖరయ్య, వైస్‌చైర్మన్‌గా ఉప్పుల లింగరాజు ఎన్నికయ్యారు. నూతన కమిటీని సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, బీఆర్‌ఎస్ మండల నాయకుడు బొడ్డు రామలింగయ్య సన్మానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కె.వెంకన్న, వీరమల్లు, తిరుపతయ్య, పద్మ, శైలజ, కళమ్మ, లొడంగి లింగరాజు, మెండె సురేష్, సభ్యులు విజయ్, వెంకన్న, శ్రీను, అనిల్, సత్తయ్య, సైదులు, గోపాల్, సత్తయ్య, సైదులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



మాట్లాడుతున్న షీటీం ఏఎస్‌ఐ పాండునాయక్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ పాండునాయక్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా, 100 డయల్, సోషల్ మీడియా, సెల్‌ఫోన్‌ల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, హెడ్ కానిస్టేబుల్ హేమచంద్ర పిళ్లై, జాఫర్, ఎల్లారెడ్డి, శివరామ్, సాయిజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



క్రీడావస్తువులు అందిస్తున్న దాతలు

భానుపురి (సూర్యాపేట) : అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు అందించిన సహకారం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని 35వ వార్డు రాజారాం కాలేజీ పక్కన గల అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు చిన్నారులకు క్రీడా వస్తువులు, వంట పాత్రలు, కూలర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ, కౌన్సిలర్ శ్రీవిద్య కరుణాకర్, జమ్మిగడ్డ సెక్టార్ సూపర్‌వైజర్ దాసరి నగితా, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్‌కే సైదులు, వార్డు నాయకులు వంగూరి దానియేల్, టీచర్ బంగారు పద్మ, ఆయా ధనమ్మ, దాతలు రెడ్డిమల్ల వీరయ్య, కమలమ్మ, హనీఫా, గౌసియా భాను పాల్గొన్నారు.

ప్రజాపోరు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి : సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈనెల 14నుంచి నిర్వహించే ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకుడు వేర్పుల లక్ష్మయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యాత్రను ఈనెల 14న చివ్వెంల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గమ్మిడి నర్సయ్య ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నల్లగంటి రోశయ్య, సుధాకర్, పీవైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరుశరాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శోభారాణి

నాగారం : యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీడీఓ గాలి శోభారాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఈటూరులో రెండో విడత గొర్రెల పంపిణీపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండో విడతలో గ్రామానికి 134 గొర్రెల యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులు తమ కుల ధ్రువీకరణ పత్రంతో పాటు, ఆధార్, బ్యాంకు అకౌంట్ల జిరాక్స్ పత్రాలను గ్రామ కార్యదర్శికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, ఎంపీఓ ధార శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి రవి, ఎల్ఎస్ఏ మురళీ, కార్యదర్శి భవాని, యాదవ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నూతన భవనాలు

- 12భవనాలకు నిధులు మంజూరు
- ఒక్కో భవన నిర్మాణానికి రూ.20లక్షలు
- పలుచోట్ల ప్రారంభమైన పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం గతంలో 500జనాభా దాటిన గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రెయినేజీల ఏర్పాటుతో పాటు తదితర మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తోంది. అయితే పంచాయతీలు పాలన సాగిస్తున్న గ్రామపంచాయతీల భవన నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో శిథిలావస్థకు చేరడంతో పాటు నూతనంగా ఏర్పాటైన పంచాయతీలకు ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులను విడుదల చేసింది. మండలంలోని 12 పంచాయతీలకు నిధులు విడుదల కావడంతో పలు గ్రామాల్లో భవన నిర్మాణాల పనులు ప్రారంభమయ్యాయి.



కోటపహాడ్‌లో ముగ్గుపోసిన అధికారులు (ఫైల్)

30గ్రామపంచాయతీలు..

మండల వ్యాప్తంగా గతంలో 19గ్రామపంచాయతీలు ఉండగా.. నూతనంగా తండాలను పంచాయతీలుగా మార్చడంతో వాటి సంఖ్య 30కి చేరింది. అయితే గతంలో ఉన్న పంచాయతీలకు దశాబ్దాల క్రితం భవనాలు నిర్మించడంతో చాలావరకు శిథిలావస్థకు చేరాయి. మండలంలోని గట్టికల్, కోటపహాడ్, ఏనుబాముల, కందగట్ల, ఏపూరు, మక్తాకొత్తగూడెం, దాచారం గ్రామపంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరడంతో పాటు ప్రస్తుత అవసరాలకు ఏ మాత్రం సరిపోవడం లేదు. దీంతో ఆయా పంచాయతీలకు నూతన భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే నూతనంగా ఏర్పడిన పీపానాయక్‌తండా, కొత్తతండా, కోటినాయక్ తండా, బోరింగ్‌తండా, బోట్యాతండాలకు భవనాలు మంజూరయ్యాయి. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన పంచాయతీల్లో అద్దె ప్రతిపాదికన, అరకొర వసతుల మధ్య పంచాయతీ భవనాల్లో పాలన సాగిస్తున్నారు. పలు పంచాయతీల భవనాలకు నిధులు మంజూరు చేయడంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భవనం మంజూరు చేయడం హర్షణీయం



మా గ్రామంలో పాత భవనంలో పాలనసాగించాలంటే ఇరుకు భవనంలో ఇబ్బందిగా ఉండేది. అది శిథిలావస్థకు చేరడంతో వర్షం వస్తే కురుస్తోంది. వర్షాకాలం రికార్డులు తడవకుండా జాగ్రత్తలు పడేవాళ్లం. ఇప్పుడు పంచాయతీకి నూతన భవనం మంజూరు చేయడం హర్షణీయం. గ్రామానికి నూతన పంచాయతీ భవనాన్ని మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు.

– మందడి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ కోటపహాడ్

ముస్లింలకు పవిత్రమైనది రంజాన్ మాసం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్ష విజయవంతం కావాలని, అల్లా దీవేనలు అందరికి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లింలకు స్వయంగా వడించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్ భాషా, రామగిరి నగేష్,



చివ్వెంల : ముస్లింలకు తోఫా అందజేస్తున్న మంత్రి

ఆసీఫ్, సయ్యద్, రియాజ్, షాహిద్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



నాగారం : శాంతినగర్ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న వడ్డేపల్లి రవి

నాగారం : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని శాంతినగర్ మసీదులో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ వడ్డేపల్లి రవి బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, శ్రీను, ముస్లింలు ఎస్‌కె.వలీ, హుస్సేన్, నాగుల్‌మీరా, సైదా, సలీం పాల్గొన్నారు.

తుంగతుర్తి : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ముస్లింలకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుడగాని రాములుగౌడ్, ముస్లింలు బాబాషరీఫుద్దీన్, ఎండీ రఫీక్, షేక్.కరీం, అబ్దుల్, సిద్దిక్, హుమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



అవగాహన సదస్సులో పాల్గొన్న జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్ తదితరులు

అర్వపల్లి : రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసుకొని ప్రభుత్వం కల్పించే రాయితీలను పొందాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయిల్‌పామ్ తోటల సాగుపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటివసతి కలిగిన రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్, మొక్కలను రాయితీ ద్వారా అందిస్తుందని, వీటికి తోడు యాజమాన్య పద్ధతి కింద ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్లు సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో బైరబోయిన రామలింగయ్య, పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ. హమీద్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, రైతులు, కడారి నరేష్, పులిచర్ల కృష్ణమూర్తి, ప్రభు, రాజలింగం, పెద్దయ్య, డాక్టర్ కిరణ్, పృథ్వీ, శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం



సమావేశంలో మాట్లాడుతున్న కామళ్ల నవీన్

పెన్‌పహాడ్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, హమాలీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని సీతమ్మతండాలో తెలంగాణ ప్రగతిశీల, మిల్ వర్కర్స్ హమాలీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన ప్రజాస్వామిక కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ కార్మిక వర్గాన్ని రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కామళ్ల సుందరయ్య, రవీందర్, శ్రీను, బలరాం, సురేష్, బీమ్లా, శ్రీను, గోవింద్, రమేష్, పుల్లయ్య, జాను తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని వినతి



అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. పార్టీ అధ్యక్షురాలు షర్మిల పిలుపుమేరకు బుధవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉందని, జిల్లాలో ప్రైవేట్ కంపెనీలు అధికంగా ఉన్నా నిరుద్యోగులకు కనీసం ప్రైవేట్ ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇతర రాష్ట్రాల వారికి కంపెనీలలో ఉద్యోగాలు ఇస్తున్నారని, దీనిపై కలెక్టర్ దృష్టి సారించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను తీసుకోవాలని కోరారు. కార్యాక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిపాల వేణుయాదవ్, పట్టణ అధ్యక్షుడు డేగల రమేష్, గోరంట్ల సంజీవ, ఎండీ రఫీ, తిప్పాల సతీష్, బాబా, వేణుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అమానుషం

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అమానుషమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడం హేయమైన చర్యని అన్నారు. ఈనెల–14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రాహుల్‌గాంధీకి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాలలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు, అంజిరెడ్డి, గంగయ్య, తప్పెట్ల శంకర్, సర్పంచ్ అశోక్, రాంబాబు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడం అమానుషమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, నాయకులు అమృతమల్లు, వెంకన్న, లింగయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

నాగారం : కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటును నిరసిస్తూ ఈనెల 14న మంచిర్యాల జిల్లాలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, శ్రీను, సోమయ్య, వెంకటభిక్షం, వీరమల్లు, సోమయ్య, కర్ణాకర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఈనెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందాచారి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఆయనకు మద్దతుగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రక్తదాన శిబిరం

తిరుమలగిరి (తుంగతుర్తి) : యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సజన్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 50మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, ఎంపీటీసీ జమ్మిలాల్, ప్రేమ్‌ప్రసాద్, పేరాల వీరేష్, వంశీ, మహేష్, సంతోష్, రమేష్, యశ్వంత్, చంటి ఉన్నారు.

కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు సురభి రాంబాబుగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బుధవారం మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గాంధీ, నారాయణ, ప్రవీణ్‌రెడ్డి, చంద్రం ఉన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభలను జయప్రదం చేయాలి

నాగారం : ఈనెల 13, 14తేదీల్లో జరిగే పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ చేతుల మీదుగా జార్జిరెడ్డి వర్ధంతి సభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జార్జిరెడ్డి వర్ధంతి సభలకు యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మందడి శ్రీధర్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

సూర్యాపేట రూరల్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇమాంపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కక్కిరేణి నాగయ్య, సర్పంచ్ పాముల ఉపేందర్, ఎంపీటీసీ మామిడి కిరణ్, సుజాతవెంకన్న, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం వెంకయ్య, ఏఓ జానివియా, ఏఈఓ ఆయేషా, సీసీ విజయభాను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 5, 13వ వార్డులలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత, సరిత, ప్రియలత, తహసీల్దార్ రమణారెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్, ఏఈఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



సూర్యాపేట రూరల్ : ఇమాంపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చివ్వెంల(సూర్యాపేట) : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బీబీగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు అరబెట్టిన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఎస్.కిరణ్‌కుమార్, వార్డు కౌన్సిలర్ రవినాయక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మద్దిరాల : గ్రామాల్లో త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆయా గ్రామాల వీబీకేలకు, మహిళా సంఘం సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, ఏపీఎం మైసయ్య, వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వీబీకేలు, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని

అర్హులైన గీత కార్మికులకు సభ్యత్వం ఇవ్వాలి

ఆత్మకూర్ (ఎస్) : అర్హులైన ప్రతి గీత కార్మికుడికి సభ్యత్వం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటి చెట్లు ఎక్కుతున్న దాదాపు 68మంది గీత కార్మికులకు ఎక్సైజ్ ఎస్ఐ పి.కుమారస్వామి తాటి ట్రాకింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాటిచెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, గుర్తింపు కార్డు ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతిగీత కార్మికుడికి వృద్ధాప్య పెన్షన్ వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, సంఘం జిల్లా నాయకులు



ట్రాకింగ్ టెస్ట్‌లో పాల్గొన్న గీత కార్మికులు

అబ్బగాని భిక్షం, ఉయ్యాల నగేష్, బీసీ కమిటీ జిల్లా అధ్యక్షులు కసగాని బ్రహ్మంగౌడ్, జెర్రిపోతుల కృష్ణ, నోముడి వెంకన్న, బెల్లంకొండ ఇస్తారి, బెల్లంకొండ వెంకన్న, ఎక్సైజ్ జమిందార్ నజీర్, గ్రామ సొసైటీ అధ్యక్షుడు చావుగాని మల్లయ్య, రాములు, అంజయ్య, రాములు, మధుసూదన్, నారాయణ, లింగయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



చివ్వెంల : ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నాగారం : ఎంపీపీ కూరం మణికి వినతిపత్రం అందజేస్తున్న జేపీఎస్‌లు

నాగారం : గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లను రెగ్యులరైజ్ చేయాలని, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. 2019లో తాము జేపీఎస్‌లుగా నియమితులయ్యామని, దీంతో 2022లో మా ప్రొబేషనరీ కాలం 3ఏళ్లు పూర్తయ్యిందని తెలిపారు. జేపీఎస్‌లు 4ఏళ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు కొమ్ము అరుణ్, శోభన్, శ్రీనివాస్, జిందగిరి, వెంకటేష్, భవాని, గోపి, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రొబేషన్ కాలం ముగిసిన నేపథ్యంలో తమకు పేస్కేల్ వర్తింపజేసి, పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు కొప్పుల బక్కయ్య, మధు, రజిని, అశోక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జూనియర్ పంచాయతీ, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీపీఎస్‌ఎఫ్ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల భవిష్యత్ కార్యాచరణకై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కార్యదర్శులు మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ వెంటనే జీఓ విడుదల చేయాలని, సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ ఇవ్వాలని కోరారు. అలాగే అవుట్‌సోర్సింగ్ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో టీపీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు నవీన్‌రెడ్డి, నెహ్రూనాయక్, లింగయ్య, నారాయణమూర్తి, రాజశేఖర్‌రెడ్డి, జ్యోతి, మహాలక్ష్మి, శ్రీనివాసరాజు, పర్వాన, మాళవిక, కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులు, జీవన విధానంపై సర్వే

నూతనకల్ : భారత ప్రభుత్వం జాతీయ ఆర్థిక పరిస్థితులు, జీవన విధానంపై మండల కేంద్రంలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులు, జీవన విధానంపై అధ్యయనం చేయడం కోసమే సర్వే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో స్టాటిస్టిక్ సర్వే సభ్యుడు సాయికిరణ్, పంచాయతీ కార్యదర్శి రవిశర్మ, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

16న ప్రవేశపరీక్ష

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం ఈనెల 16న పరీక్ష నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు, 7నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈఈ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తిలోని సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న తుంగతుర్తి, వెంపటి, గానుగుబండ, దేవునిగుట్టతండాల్లో ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లిలో నూతనంగా నిర్మించే శ్రీవిశాలక్ష్మి సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ (శివాలయం) నిర్మాణానికి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ వడ్డేపల్లి రవి బుధవారం రూ.25వేలు విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దానం యాదగిరి, రామనర్సయ్య, అంతయ్య, బొడ్డు అయోధ్య, శాగంటి నాగరాజు పాల్గొన్నారు.

సామేలుకు సన్మానం

బొల్లంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ విశాలక్ష్మి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ (శివాలయం) నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు రూ.25వేలు విరాళం అందించారు. దీంతో ఆయనను బుధవారం గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

అర్వపల్లి : గ్రామ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా గిరిజనులు సహకరించాలని సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సూర్యానాయక్‌తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో సర్పంచ్ మాట్లాడారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు సుజాత, వీరయ్య, భిక్షం పాల్గొన్నారు.

రత్నంరాజు మృతికి నివాళి

నాగారం : మండల పరిధిలో వర్ధమానుకోట జెడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన మేడిద రత్నంరాజు (57) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, పడిశాల పెద్దలింగయ్య, మాజీ సర్పంచ్ బెల్లి సైదులు, సుదర్శన్‌రెడ్డి, అశోక్, బయ్యన్న, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.